ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అధైర్యపడకుండా, విద్యతోనే ఉన్నత విజయాలు సాధించవచ్చని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు.

2. భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఐదు దేశాల పర్యటన దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ అన్నారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడతాయి.

## VP - EDU TOUR STUDENTS

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బృందం ఢిల్లీ విద్యా పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిసింది. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ పర్యటన వారి ఆలోచనా పరిధిని విస్తరిస్తుందని ఉపరాష్ట్రపతి అభినందించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అధైర్యపడకుండా, విద్యతోనే ఉన్నత విజయాలు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక

దృష్టి పెట్టాలన్నారు. పర్యటనకు వచ్చిన 41 మంది ప్రతిభావంతులలో 27 మంది బాలికలు ఉండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది 'నారీ శక్తి'కి నిదర్శనమని కొనియాడారు.

NSD

**VAISHNAW - SECURITY MEETING**

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో క్షేత్రస్థాయి అధికారులతో ఉన్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ఇటీవల రైళ్లలో జరిగిన పలు అగ్నిప్రమాద ఘటనలపై జరిపిన ప్రాథమిక విచారణలో సంఘ విద్రోహ శక్తుల ప్రమేయం ఉన్నట్లు వెల్లడైనట్లు గుర్తించారు. ఇలాంటి ఘటనలను తీవ్రంగా పరిగణించామని, రైల్వే భద్రతా దళం ఈ అంశాలపై చురుకుగా దర్యాప్తు చేస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది. మెరుగైన రిపోర్టింగ్ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో నిఘా సమాచార సేకరణ యంత్రాంగాలను బలోపేతం చేయడంపై ఈ భద్రతా సమీక్షా సమావేశంలో చర్చలు జరిపారు. సాంకేతికత ఆధారిత భద్రతా వ్యవస్థలను మెరుగుపరుస్తూ, రైల్వే నెట్‌వర్క్ అంతటా సీసీటీవీ కవరేజీని విస్తరించడం, కార్యాచరణ భద్రతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. సైబర్ భద్రతను బలోపేతం చేయడం, కెమెరా స్పెసిఫికేషన్లను అప్‌గ్రేడ్ చేయడం, ఏఐ ఆధారిత నిఘా, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయడం వంటి అంశాలను కూడా ఈ సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

NSD

**REV. JITHENDRA UMMID**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఉమ్మిద్ నెట్‌వర్క్ పేరిట వంశపారంపర్య రుగ్మతల నిర్వహణ ప్రత్యేక పద్ధతులను కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ జాతికి అంకితం చేశారు. బయోటెక్నాలజీ విభాగంలో జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం తక్కువ ధరలలో ప్రజలందరికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా పని చేస్తుందని మంత్రి తెలిపారు. జన్యు నిర్ధారణ, ప్రసవపూర్వ పరీక్షలు జన్యు కౌన్సిలింగ్ వైద్యుల సామర్థ్యం, తదితర అంశాలు ఈ కార్యక్రమం పరిధిలోకి వస్తాయని

అన్నారు.  రోగ నిర్ధారణ, కౌన్సెలింగ్, నివారణ, శిక్షణ, ప్రజారోగ్య అవగాహన వంటి అంశాలతో కూడిన ఒక సమగ్ర విధానం ద్వారా వంశపారంపర్య జన్యుపరమైన రుగ్మతలను పరిష్కరించడానికి మన దేశం చేపట్టిన మొట్టమొదటి సమగ్ర జాతీయ ప్రయత్నం ఈ కార్యక్రమం.

NSD

**GADKARI- REVIEW MEETING**

భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఆమ్‌చామ్ వార్షిక నాయకత్వ సదస్సులో గడ్కరీ మాట్లాడుతూ... అంతర్జాతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో మూడవ అతిపెద్ద స్థానంలో మన దేశం నిలిచిందని పేర్కొన్నారు. 79 లక్షల కోట్ల రూపాయలతో అమెరికా మొదటి స్థానంలో, 49 లక్షల కోట్లతో చైనా రెండవ స్థానంలో ఉండగా, 22 లక్షల కోట్ల రూపాయలతో భారతదేశం మూడవ స్థానాన్ని  కైవసం చేసుకుందని ఆయన తెలిపారు. భారతదేశ ఆటోమొబైల్ పరిశ్రమ వార్షిక వృద్ధి 30 నుండి 40 శాతానికి చేరుకుందని ఆయన తెలిపారు.

బైట్ ... నితిన్ గడ్కరీ

NSD

**REV BRICS- GROUP MEETING**

న్యూఢిల్లీలో ఈరోజు 11వ బ్రిక్స్ ఉగ్రవాద నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. విదేశాంగ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సరిహద్దు ఉగ్రవాదంతో సహా అన్ని రకాల ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రపంచ దేశాలు ఉమ్మడిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తూ, మద్దతు తెలుపుతున్న దేశాలను అంతర్జాతీయంగా జవాబుదారీలుగా చేయాలని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని కోరారు. ఉగ్రవాద నిధులు, తీవ్రవాద భావజాల వ్యాప్తి, సరికొత్త

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉగ్రవాదులు దుర్వినియోగం చేయడాన్ని అడ్డుకునేందుకు అంతర్జాతీయ సహకారం పెరగాలన్నారు.

NSD

**SHIVRAJ - AGRICOLA MEDAL**

ఇటలీ రాజధాని రోమ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర దీకి ఐక్యరాజ్యసమితి 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్' ప్రతిష్టాత్మక 'అగ్రికోలా మెడల్' బహుకరించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అంతర్జాతీయ గౌరవం దేశ ప్రతిష్టకు, దేశంలోని కష్టపడే రైతుల శ్రమకు నిదర్శనమని కొనియాడారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, ఆహార భద్రతను బలోపేతం చేయడంలో భారత్ ప్రపంచానికి సరికొత్త నమూనాను అందించిందని చౌహాన్ పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి సమయం నుండి దాదాపు 80 కోట్ల మందికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత కవచాన్ని ప్రభుత్వం అందించిందని, అలాగే 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా కోట్ల మంది రైతులకు అండగా నిలిచామని చెప్పారు.

NSD

**KAILASH MANSAROVAR YATRA**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కంప్యూటరైజ్డ్ డ్రా నిర్వహించి 2026 కైలాష్ మానసరోవర్ యాత్రకు యాత్రికులను ఎంపిక చేశారు. ఈ ఏడాది యాత్ర జూన్ నుండి ఆగస్టు వరకు సాగనుంది. పూర్తిగా పారదర్శకంగా, లింగ సమతుల్యతతో కూడిన రాండమ్ పద్ధతిలో మొత్తం వెయ్యి మంది యాత్రికులను ఎంపిక చేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎంపికైన యాత్రికులు 20 బ్యాచ్‌లుగా లిపులేఖ్, నాథూ లా పాస్‌ల గుండా ప్రయాణిస్తారని, ఫలితాల వివరాలను ఎస్ఎమ్ఎస్, ఈమెయిల్ ద్వారా యాత్రికులకు పంపినట్లు ఆ శాఖ తెలిపింది.

NSD

**GOYAL - PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఐదు దేశాల పర్యటనపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు

న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు ప్రపంచం భారతదేశాన్ని నమ్మకమైన భాగస్వామిగా చూస్తోందని, ప్రధానమంత్రి పర్యటన దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్‌లో 75 నుండి 100 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు యూఏఈ అంగీకరించడంతో పాటు మొత్తం 57 కీలక ఒప్పందాలు జరిగాయని తెలిపారు.

బైట్ ... పియూష్ గోయల్

NSD

## INDIA-AFRICA SUMMIT

ఈనెల 28 నుండి 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సిన నాల్గవ 'ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ చైర్‌పర్సన్, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ పరస్పర సంప్రదింపుల తర్వాత ఈ సదస్సును మరో తేదీకి మార్చాలని నిర్ణయించారు. కొత్త తేదీలను త్వరలోనే ఖరారు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆఫ్రికా ప్రభుత్వాలకు భారత్ తన సంఘీభావాన్ని ప్రకటించింది.

NSD

## INTER- MINISTERIAL BRIEFING

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో మన దేశంలో క్రూడాయిల్, పెట్రోల్, డీజిల్, సహజ వాయువు, LPG నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. దేశీయ అవసరాల కోసం రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తూ రోజుకు 46-47 వేల టన్నుల LPG ని ఉత్పత్తి చేస్తున్నాయని అన్నారు. గత మూడు రోజుల్లోనే 1.34 కోట్ల డొమెస్టిక్ సిలిండర్లను పంపిణీ చేశామన్నారు. మార్చి నుండి కొత్తగా 7.6 లక్షల ఇళ్లకు PNG కనెక్షన్లు ఇచ్చామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇంధన కొరత లేనందున ప్రజలు ముందస్తుగా కొనుగోళ్లు

చేయవద్దని, అవసరమైన మేరకే కొంటూ ఇంధనాన్ని పొదుపు చేయాలని కోరారు.

బైట్ ... సుజాత శర్మ

NSD

**IMD-WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్‌లలోని పలు ప్రాంతాల్లో ఈరోజు వడగాల్పుల వీచే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, విదర్భ, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఈరోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. అలాగే, రాబోయే రెండు రోజుల పాటు ఒడిశా, ఉత్తరప్రదేశ్, విదర్భలోని కొన్ని ప్రాంతాలలో రాత్రి వేళల్లోనూ వేడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని IMD తెలిపింది.

**NSD**

**DAY IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడతాయి. రాత్రి 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్ స్థానాన్ని దక్కించుకోగా, పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానం కోసం చెన్నై సూపర్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో గెలవాలని భావిస్తోంది.

**NSD**

**సరస్వతి అంత్య పుష్కరాలు**

తెలంగాణ రాష్ట్రం, కాళేశ్వరంలో పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజైన ఈ ఉదయం 5 గంటల 43 నిమిషాలకు పవిత్ర త్రివేణి సంగమం వద్ద తొలి పుష్కర స్నానం నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి

కొండా సురేఖ పవిత్ర స్నానాలు ఆచరించారు. పుష్కరాల ప్రారంభం కావడంతో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

డెస్క్

**SANJIO EP-I 21-05-2026**

**VP- EDU TOUR STUDENTS**

A delegation of school students from Guntur district, Andhra Pradesh today called on the Vice President C. P. Radhakrishnan, at Uprashtrapati Bhavan. Appreciating the initiative of bringing Government school students from poor and marginalized backgrounds to Delhi on an educational tour, the Vice President said that such visits help students learn beyond classrooms and broaden their horizons.

During the interaction, the Vice President advised the students not to be discouraged by their present economic conditions. He added that education would empower them to achieve success in their life. The Vice President said that Government schools should be given greater importance and encouraged to perform well. He also urged MPs and MLAs to focus on the improvement and strengthening of Government schools.

Mr. Radhakrishnan also expressed happiness that 27 girls were among the 41 meritorious Government School students on an educational tour to Delhi, reflecting the growing strength of Nari Shakti in the country. The Vice President advised the students to always remember three principles, work hard with sincerity, remain humble in success, and use knowledge for the welfare of society.

**<><>ANUPAM/ISHANI/1748**

**SANJIO EP-I 21.05.2026**

**GADKARI- REVIEW MEETING**

Road Transport and Highways Minister Nitin Gadkari today reviewed the quality and maintenance progress of 11 thousand 672 kilometres of National Highway Projects in Uttar Pradesh during a meeting held in New Delhi. During the review, Mr Gadkari emphasized the importance of timely execution, strict adherence to quality standards, and the adoption of advanced technologies to ensure sustainable and efficient highway infrastructure. He highlighted that robust road networks are critical for enhancing connectivity, driving economic growth, and improving commuter

convenience. The Minister also directed officials to ensure comprehensive monsoon preparedness by implementing preventive measures and establishing effective response mechanisms to maintain road safety and durability across the network.

**SHIVANG/ ANUPAM/ 1747**

**SANJIO EP-I 21-05-2026**

**REV BRICS- GROUP MEETING**

India has called for united global efforts to combat terrorism in all its forms, including cross-border terror. Addressing the 11th Annual BRICS Counter Terrorism Working Group meeting in New Delhi **today**, Ministry of External Affairs Secretary (West) Sibi George stressed the need to hold accountable those sheltering and supporting terrorism.

Highlighting concerns over cross-border terrorism, MEA Secretary stressed the need to hold accountable those supporting and sheltering terror groups. Addressing the BRICS Counter Terrorism Working Group meeting in New Delhi, he called for zero tolerance against terrorism and stronger international cooperation to tackle terror financing, radicalisation and misuse of emerging technologies by terrorist groups. He also urged making the BRICS anti-terror mechanism more resilient, inclusive and outcome-oriented.

**<><>ANUPAM/ISHANI/1729**

**SANJIO EP-I 21-05-2026**

**INTER- MINISTERIAL BRIEFING**

The government today reassured that India has sufficient supplies of crude, petrol, diesel, natural gas, and LPG, with refineries operating at optimum capacity to meet the demand. LPG production has been ramped up and every day around 46 to 47 thousand tonnes of LPG are produced in refineries. Addressing an inter-ministerial briefing in New Delhi, on the West Asia situation, Joint Secretary in the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma said that supply remains stable, and steps are being taken to ensure availability across all petrol pumps. Supply of LPG for cooking purposes is stable and in the last three days, delivery of one crore 34 lakh domestic LPG cylinders has been made while the supply of commercial LPG remained one lakh 32 thousand tonnes since 1st of this month. On Natural gas she informed that PNG connections are expanding with over 7.6 lakh households connected since March, while infrastructure has been created for 2.81 lakh PNG connections and around 8 lakh new registrations has been

made with PNG. Strict enforcement actions are also underway, with inspections, penalties, and notices issued against violators in the past few days. She urged citizens to avoid panic buying, stating that sufficient fuel stocks are available, and advised people to purchase only as needed and conserve energy.

**BYTE - SUJATA SHARMA**

**<><>ANAND/ISHANI/1630**

**SANJIO::RZ EP-I 21.05.2026**

**KAILASH MANSAROVAR YATRA**

External Affairs Minister Dr. S. Jaishankar conducted the computerized draw for selection of Yatris for the Kailash Manasarovar Yatra 2026. The 2026 edition of the Yatra will commence in June and conclude in August. External Affairs Ministry said in a statement that a total of one thousand Yatris have been selected through a fair, computer-generated, random, gender-balanced selection process. The selected Yatris will travel in 20 batches, each consisting of 50 Yatris, through the Lipulekh and Nathu La passes. Both routes are now fully motorable, and involve very little trekking. The route and batch details are available on the Yatra website.

Notifications regarding selection have been sent to shortlisted Yatris through SMS and email. Yatris can also log in to the Yatra website to check the status of their selection. They may also dial the helpline number: 011-23088214.

<><><> **SUPARNA/ MAIL/ 1618**

**SANJIO EP-I 21-05-2026**

**INDIA-AFRICA SUMMIT**

The fourth India-Africa Forum Summit scheduled to be held from 28th to 31st May in New Delhi, has been postponed in view of the evolving health situation in parts of Africa. External Affairs Ministry said that consultations were held between India, Chairperson of the African Union, and the African Union Commission. Following these consultations, it was agreed that it would be advisable to convene the Fourth India-Africa Forum Summit at a later date. New dates for the Summit and its associated meetings will be finalized through mutual consultations and communicated in due course. New Delhi has expressed its solidarity with the peoples and Governments of Africa and its readiness to contribute to Africa CDC-led efforts aimed at addressing the

evolving health situation. India and Africa reaffirmed their longstanding partnership founded on solidarity, mutual respect, South-South cooperation, and a shared commitment to peace, development, prosperity, and the well-being of their peoples.

**<><>Suparna/1555**

**SANJIO EP-I 21-05-2026**

**GOYAL - PM VISIT**

Union Minister and BJP leader Piyush Goyal today said that the world is looking towards India as a trusted partner. Addressing a press conference in New Delhi on Prime Minister Narendra Modi’s five nation visit, Mr Goyal said that the visit guarantees advantages for every segment of the society. He said that the Prime Ministers' visit reflects that India stands strongly on the global stage. He said, 57 significant agreements were signed including the commitment of UAE to invest 75 to 100 billion dollars in India during the tour. He also hit out at Congress leader Rahul Gandhi for his alleged derogatory remarks against Prime Minister Narendra Modi. He said that due to the negative politics of Mr Gandhi people are rejecting the Congress in elections.

**BYTE - PIYUSH GOYAL -**

**<><>ANAND/SAMARTH/1539 HRS**

**SANJIO EP-I 21.05.2026**

**VAISHNAW - SECURITY MEETING**

Union Railways Minister Ashwini Vaishnaw today held a high-level security review meeting in New Delhi with field officers. During the meeting, it was noted that preliminary investigations into several recent fire incidents in trains have revealed the involvement of anti-social elements. The Ministry said that such incidents has been taken up seriously and the Railway Protection Force is actively probing them.

The discussions during the security review meeting focused on strengthening intelligence gathering mechanisms from the field through an improved reporting system. Emphasis was also laid on enhancing technology-driven security systems, expanding CCTV coverage across the

railway network, and improving operational security coordination between. The meeting also highlighted strengthening cyber security, upgrading camera specifications, and deploying AI-based surveillance and monitoring systems.

**<><>ANAND/DIPENDRA/1544**

**SANJIO EP-I 21.05.2026**

**SHIVRAJ - AGRICOLA MEDAL**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that India has presented a new model to the world by increasing agricultural production, strengthening food security, and bringing positive changes in the lives of millions of farmers. Expressing happiness over the conferment of Food and Agriculture Organization (FAO) Agricola Medal to Prime Minister Narendra Modi in Rome, Mr Chouhan said that this honour is a symbol of the growing prestige of new India. He said, the world looks upon India's policies, leadership, and humanitarian vision with respect. He said that this award is a living testament to country's hardworking farmers. The Minister emphasised that the government provided the world's largest food security shield to nearly 80 crore people since Covid pandemic, supporting millions of farmers through the PM Kisan Samman Nidhi scheme.

**<><>SHIVANG/DIPENDRA/1548**

**TAPAN DP-II 21.05.2026**

**DAY IPL**

In IPL Cricket, Gujarat Titans will take on Chennai Super Kings at the Narendra Modi Stadium in Ahmedabad this evening. The match is scheduled to begin at 7:30 PM. Gujarat Titans have already secured a place in the Playoffs, while Chennai Super Kings will be looking to strengthen their chances for the fourth spot in the points table.

**<><>SHAILESH/NET/1054**